

## జర్నలిస్టులకు అండగా ఉంటా

వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

8లో..


# వరంగల్ వాయిస్
Evening Daily

సంపుటి : 04 | సంచిక : 15
పేజీలు : 08 | వెల: రూ.5/-

మంగళవారం
సెప్టెంబర్ 24, 2024

www.epaper.warangalvoice.net | www.warangalvoice.net




# వరంగల్ పై స్పెషల్ ఫోకస్

## హైదరబాద్ దీటుగా అభివృద్ధి

- దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ
- మేయర్ సుధారాణి అధ్యక్షతన కౌన్సిల్ సమావేశం
- అండర్ గ్రౌండ్ డ్రైనేజీకి తీర్మానం
- ఎజెండా అంశాలు ఏకగ్రీవంగా ఆమోదం
- తమకు ప్రాధాన్యం ఇవ్వడంలేదంటూ బీజేపీ, బీఆర్ఎస్ కార్పొరేటర్ల నిరసన
- మాట్లాడే అవకాశం ఇవ్వడంలేదంటూ బీఆర్ఎస్ వాకౌట్

వరంగల్ పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పెషల్ ఫోకస్ పెట్టారని, హైదరాబాద్ కు దీటుగా అభివృద్ధి చేసేందుకు ఆయన కృతనిశ్చయంతో ఉన్నారని అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ ప్రకటించారు. వరంగల్ మహా నగరపాలక సంస్థ సర్వసభ్య సమావేశం మంగళవారం మేయర్ గుండు సుధారాణి అధ్యక్షతన బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్ లో నిర్వహించారు. ఈ సమావేశంలో ఎక్స్ అఫిషియో సభ్యులుగా వరంగల్ తూర్పు ఎమ్మెల్యే, మంత్రి కొండా సురేఖ, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఏర్పాటుకు కౌన్సిల్ లో తీర్మానం చేయడంతోపాటు పలు ఎజెండా అంశాలను ఏకగ్రీవంగా ఆమోదించారు. కాగా నిధుల కేటాయింపులో తమకు అన్యాయం చేస్తున్నారని, కనీసం సమస్యలపై చర్చించేందుకు అవకాశం కూడా ఇవ్వడంలేదని ఆరోపిస్తూ బీజేపీ, బీఆర్ఎస్ కార్పొరేటర్లు కౌన్సిల్ కార్యాలయం ఎదుట బైటాయించి నిరసన తెలిపారు. మేయర్ గుండు సుధారాణికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. స్థానిక సమస్యలపై ప్రశ్నించకుండా తమ గొంతు నొక్కుతున్నారంటూ ఆరోపించిన బీఆర్ఎస్ కార్పొరేటర్లు సభనుంచి వాకౌట్ చేశారు.

–వరంగల్ వాయిస్, వరంగల్





వివరాలు2లో..

## భవిష్యత్ బీజేపీదే..

### సభ్యత్వ నమోదుకు భారీ స్పందన

### వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్



8లో..



8లో..

## ఈ ప్రిన్సిపాల్ మాకొద్దు

ఆమె వేధింపులు తట్టుకోలేక పోతున్నాం

మైనార్టీ విద్యార్థినుల నిరసన

# వరంగల్ పై స్పెషల్ ఫోకస్



- హైదరాబాద్ కు దీటుగా అభివృద్ధి
- దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ
- మేయర్ సుధారాణి అధ్యక్షతన
- కౌన్సిల్ సమావేశం
- అండర్ గ్రౌండ్ డ్రైనేజీకి తీర్మానం
- ఎజెండా అంశాలు ఏకగ్రీవంగా ఆమోదం
- తమకు ప్రాధాన్యం ఇవ్వడంలేదంటూ
- బీజేపీ, బీఆర్ఎస్ కార్పొరేటర్ల నిరసన
- మాట్లాడే అవకాశం ఇవ్వడంలేదంటూ బీఆర్ఎస్ వాకౌట్

**వరంగల్ వాయిస్, వరంగల్ :** వరంగల్ మహా నగరపాలక సంస్థ సర్వసభ్య సమావేశం మంగళవారం మేయర్ గుండు సుధారాణి అధ్యక్షతన బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్ లో నిర్వహించారు. విధి నిర్వహణలో ప్రమాదానికి గుర్రై మృతి చెందిన ప్రజారోగ్య కార్మికులు బొట్ల దేవస్వామి, కుమ్ము దేవయ్యలకు సంతాప సూచకంగా రెండు నిమిషాలు మౌనం పాటించారు. అదే విధంగా వారి కుటుంబ పోషనకు మునిసిపల్ సాధారణ నిధులనుంచి రూ.5లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించేందుకు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. అదే విధంగా భవిష్యత్తులో కూడా ప్రమాదవశాత్తు మృతి చెందిన ప్రతి ఔట్ సోర్సింగ్, దినసని వేత కార్మికుడికి కూడా రూ.5లక్షల చొప్పున ఎక్స్ గ్రేషియా అందించాలని నిర్ణయించారు. అనంతరం పలు ఎజెండా అంశాలను ఏకగ్రీవంగా ఆమోదించారు. బల్దియా పరిధిలో ప్రతి ఇంటి నుంచి వంద శాతం చెత్త సేకరణతోపాటు తాగు నీటి సరఫరా, ఇతర అవసరాల నిమిత్తం ప్రజారోగ్య, ఇంజినీరింగ్ విభాగంలో మరో 250 మంది వర్కర్లను ఔట్ సోర్సింగ్ పద్ధతిలో తీసుకునేందుకు కౌన్సిల్ ఏకగ్రీవంగా తీర్మాణించింది.

## స్టడీ టూర్ ఓకే..

మధ్యప్రదేశ్ లోని ఇండోర్, కేరళలోని కొచ్చి, తిరువనంతపురం స్మార్ట్ సిటీల్లో అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి పనుల అవగాహన, అధ్యయనంకోసం మేయర్, డిప్యూటీ మేయర్, ఎక్స్ అఫిషియో సభ్యులు, కమిషనర్, కార్పొరేటర్లందరూ స్టడీ టూర్ నిర్వహించేందుకు కౌన్సిల్ సమావేశం ఏకగ్రీవంగా అమోదించింది. అన్నపూర్ణ పథకం ద్వారా రూ.5లకే పేదలకు ఆహారం సరఫరా చేస్తున్న అక్షయ పాత్ర ఫౌండేషన్ వారికి రూ.2.35కోట్లు, చెల్లించేందుకు ఆమోదించారు. బల్దియా ఇండోర్ స్టేడియంలో ఔట్ సోర్సింగ్ పద్ధతిన పని చేస్తున్న బ్యాడ్మింటన్ కోచ్ ఎం.శ్రీధర్ కాల పరిమితిని మరో సంవత్సరం పొడిగిస్తూ తీర్మాణం చేశారు. అదే విధంగా కాశిబుగ్గ సర్కింల్ పరిధిలోని పోచమ్మమైదాన్, బొల్లికుంట, హెడ్ పోస్టాఫీస్, చార్ బౌళీలోని పలు మునిసిపల్ దుకాణాలకు బహిరంగ వేలం నిర్వహించేందుకు సభ ఆమోదం తెలిపింది.





## వంద స్వచ్ఛ ఆటోలకు ఆమోదం..

15వ ఆర్థిక సంఘం నిధులతో రూ.8.50కోట్ల వ్యయంతో వంద స్వచ్ఛ ఆటోల కొనుగోలుతోపాటు రూ.1.50కోట్లతో మూడు కాంపాక్టర్లు, రూ.2.10కోట్లతో ఐదు స్కిడ్ స్టీర్ లోడర్ తయారీ, సరఫరా, డెలివరీలు, రూ.70లక్షలతో ఒక హిటాచీ క్లారార్ ఎక్స్ కవేటర్, రూ.4కోట్లతో ముప్పై క్లారార్ తో కూడిన ట్రాక్టర్ల సరఫరా, డెలివరీ, రూ.కోటితో పారిశుధ్య కార్మికులకు కావాల్సిన పనిముట్లు, రూ.40లక్షలతో ఒక హైడ్రాలిక్ స్కై లిఫ్ట్, రూ.60లక్షలతో నాలుగు బొలెరోస్ క్యాంపర్ ల కొనుగోలు, రూ.40 లక్షలతో 250 పోల్ మౌంటెడ్ ట్విన్స్, రూ.1.50 కోట్లతో పది బయో కంపోస్ట్ యార్డుల నిర్మాణం, రూ.2 కోట్లతో రెండు లక్షల డస్ట్ బిన్ లను కొనుగోలు చేయాలని కౌన్సిల్ ఏకగ్రీవంగా ఆమోదించింది.

## ఉద్యోగులకు గుడ్ న్యూస్..

మహా నగర పాలక సంస్థలో పనిచేస్తున్న 3,749మంది అవుట్ సోర్సింగ్, దినసరి వేతన కార్మికులకు 11నెలల వేతనం రూ.75.64 కోట్లను చెల్లించుటకు కౌన్సిల్ ఆమోదముద్ర వేసింది. అదే విధంగా 163 మంది స్వచ్ఛ ఆటో డ్రైవర్లు కమ్ ఓనర్లకు ఆరు నెలల వేతనం రూ.1.85 కోట్లు, డిప్యూటేషన్ పద్ధతిలో పనిచేస్తున్న ఎనిమిది మంది హోంగార్డులకు ఒక సంవత్సరం వేతనం రూ.27.73 లక్షలు, అర్బన్ మలేరియా విభాగంలో పనిచేస్తున్న 90మంది దినసరి కార్మికులకు రోజుకు రూ.427 చొప్పున సంవత్సర కాలానికి రూ.1.39 కోట్లను చెల్లించేందుకు కౌన్సిల్ సమావేశం ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది.







## బీఆర్ఎస్ కార్పొరేటర్ల వాకౌట్..

బీఆర్ఎస్ కార్పొరేటర్లకు కౌన్సిల్ సమావేశంలో కనీస ప్రాధాన్యం ఇవ్వడం లేదని ఆరోపిస్తూ కౌన్సిల్ హాల్ ఎదుట వేర్వేరుగా బైటాయించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ కార్పొరేటర్లు మేయర్ పక్షపాత వైఖని నశించాలని, మేయర్ డౌన్ డౌన్ అంటూ నినదించారు. కేవలం కాంగ్రెస్ కార్పొరేటర్లకు అభివృద్ధి నిధులు కట్టబెడుతూ తమను పట్టించుకోవడం లేదని ఆరోపించారు. పర్సంటేజీలకోసంమే సప్లమెంటరీ ఎజెండాలు ప్రవేశ పెట్టారంటూ మండి పడ్డారు. అయితే సమావేశం హాల్ లోకి వెల్లకుండా అడ్డుగా కూర్చోవడంతో పోలీసులకు బీఆర్ఎస్ కార్పొరేటర్లకు మధ్య వాగ్వాదం జరింగింది. నిరసన తెలిపిన కార్పొరేటర్లు అక్కడినుంచి వెళ్లిపోవాలంటూ పోలీసులు హెచ్చరించడంలో వారు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కౌన్సిల్ సమావేశం మందిరంలోకి ప్రవేశించిన బీఆర్ఎస్ కార్పొరేటర్ల సభను ప్రారంభించకుండా అడ్డుకున్నారు. వారికి పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి నచ్చజెప్పడంతో కొంత వరకు శాంతించారు. అయినా సమావేశంలో మాట్లాడే అవకాశం ఇవ్వడంలేదంటూ సభనుంచి వాకౌట్ చేశారు.

## బీజేపీ కార్పొరేటర్ల నిరసన..

బీజేపీ పాలిత డివిజన్లపై పక్షపాత ధోరణిని నిరసిస్తూ పలువురు కార్పొరేటర్లు సమావేశ మందిరం గేటు ఎదుట బైటాయించి నిరసన తెలిపారు. అధికార కాంగ్రెస్ ప్రభుత్వం విపక్ష కార్పొరేటర్లపై చిన్న చూపు చూస్తోందని ఆయా డివిజన్ల అభివృద్ధికి నిధులు కేటాయింకాకుండా డివిజన్లను సమస్యలకు కేంద్రాలుగా మారుస్తున్నారని 60వ డివిజన్ కార్పొరేటర్ డాక్టర్ దాస్యం అభినవ్ భాస్కర్ ఆరోపించారు. పోలీసుల పహారాలో కార్పొరేటర్లకు కనీసం నిరసన తెలిపే హక్కును కూడా లేకపోవడం దౌర్భాగ్యమని ఆయన అన్నారు. సమావేశ మందిరంలోకి భాజపా కార్పొరేటర్లు పంపకుండా అత్యుత్సాహం చూపించిన పోలీసుల తీరును దుయ్యబట్టారు. కార్పొరేటర్లతో కాకుండా పోలీసుల కాపాలతో కౌన్సిల్ సమావేశం నిర్వహించాలని అనుకోవడం అత్యంత హేయనియమైన చర్యగా అభినవ్ భాస్కర్ అభివర్ణించారు.

## ఆక్రమణలపై చర్యలు..: మంత్రి సురేఖ



కౌన్సిల్ సమావేశానంతరం మీడియా పాయింట్ లో మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ వరంగల్ నగరాభివృద్ధిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పెషల్ ఫోకస్ పెట్టారని, హైదరాబాద్ కు దీటుగా అభివృద్ధి చేసేందుకు ఆయన కృతనిశ్చయంతో ఉన్నారన్నారు. అదే విధంగా అండగ్ గ్రౌండ్ డ్రైనేజీ ఏర్పాటుకు సభ ఆమోదం తెలిపిందన్నారు.

విపక్ష కార్పొరేటర్లకు కూడా అందరితో సమానంగా నిధులు మంజూరు చేయడంతోపాటు కౌన్సిల్లో మాట్లాడడానికి సమయం కేటాయించామన్నారు. నగరంలో ఆక్రమనకు గుర్రైనా ప్రభుత్వ స్థలాలను గుర్తించి నోటీసులు జారీ చేసి చర్యలు తీసుకునే విధంగా తిర్మానం చేశారన్నారు. వరంగల్ నగరంలో అన్ని చెరువుల అభివృద్ధిపై తీర్మాణం చేశామని, నయీంనగర్ నాల బ్రిడ్జితో ముంపు ప్రాంతవాసుల కష్టాలను కాంగ్రెస్ పార్టీ తీర్చిందన్నారు. ఏయిర్ పోర్టు నిర్మాణం, కాళోజీ కళా క్షేత్రానికి ప్రత్యేక ఫండ్స్ తీసుకొచ్చామన్నారు. వర్షా కాలంలో ప్రభలుతున్న రోగాలపై ప్రత్యేక టీం ఏర్పాటు చేశామని, విద్య, వైద్యం అభివృద్ధి సంక్షేమాలపై రేవంత్ రెడ్డి ఆదేసాను సారం ముందుకెళ్తున్నామన్నారు. గత పాలకుల విమర్శలు మేము పట్టించుకోమని, మా పని మేము చేసుకుంటు పోతున్నామన్నారు. లక్షల కోట్లు మింగిన బీఆర్ఎస్ ప్రభుత్వం మాకు అప్పులకుప్పతో ప్రభుత్వాన్ని చేతిలో పెట్టిందన్నారు. ప్రతినెల ప్రభుత్వ ఉద్యోగులకు వేతనాలను సకాలంలో ఇస్తున్నామని, ఎక్కడ తగ్గకుండా ప్రతిచోట సంక్షేమ పథకాలను జనాలకు అందిస్తున్నామని వివరించారు. గత ప్రభుత్వంలో గుట్టలు గుట్టలుగా ఉన్న సీఎం హెల్త్ రిలీఫ్ ఫండ్ లను మా ప్రభుత్వంలో క్లియర్ చేస్తున్నామని మంత్రి సురేఖ వెల్లడించారు.

## అంగన్వాడీ కేంద్రంలో పోషణ్ పక్వాడ్



**వరంగల్ వాయిస్, మల్హర్ :** పోషణ మాసం సందర్భంగా మండలంలోని కొండంపేట, ఇప్పలపల్లె, కేసరాం పల్లె అంగన్వాడీ సెంటర్లలో సోమవారం పోషణ్ పక్వాడ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బాలింతలు, గర్భిణీ స్త్రీలకు పోషక ఆహారం తీసుకోవడం వలన కలిగే లాభాల గురించి వివరించారు. నవ జాత శిశువులు పుట్టినపుడు వారికి ముర్రు పాలు తాగించడం వలన శిశువులో రోగ నిరోధక శక్తి పెరుగుతుందని, ఆరు నెలలు నిండే వరకు తల్లి పాలు మాత్రమే పట్టించాలని, ఆరు నెలల తరువాత తల్లి పాలతో పాటు ప్రభుత్వం అందించే బాలామృతం అందించాలని తెలిపారు. అంగన్వాడీ టీచర్లు కళ్యాణి, సరిత, స్వర్ణలత, పంచాయతీ కార్యదర్శి రజిత, ఏఎన్ఎం విజయ లక్ష్మి, ఆశా వర్కర్ రాజేశ్వరి, అంగన్వాడీ ఆయాలు మౌనిక, సారమ్మ, గర్భిణీలు, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.

## ముస్తాబవుతున్న తెలంగాణ తల్లి విగ్రహం



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** నగరంలోని కుమార్ పల్లి పరిధిలో మార్కజి స్కూల్ సర్కిల్ వద్ద తెలంగాణ ఉద్యమం సమయంలో ఉద్యమ నాయకుడైన కేసీఆర్, తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్, జేఏసీ చైర్మన్ కోదండరాం, ఉద్యోగ సంఘాల నాయకుడు స్వామి గౌడ్, మాజీ ఎమ్మెల్యే వినయ్ భాస్కర్ తదితరుల చేతుల మీదుగా 2010లో విగ్రహావిష్కరణ జరిగింది. ఆనాటి గుర్తులను ప్రతి ఏటా బతుకమ్మ సందర్భంగా గుర్తు చేసుకుంటూ హనుమకొండ జిల్లా జేఏసీ ఆధ్వర్యంలో బతుకమ్మ ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తారు. ఈ సందర్భంగా తెలంగాణ తల్లి విగ్రహానికి రంగులు వేస్తూ ముస్తాబు చేస్తున్నారు. చిన్న బతుకమ్మ రోజు ఇక్కడ పెద్ద ఎత్తున మహిళలు బతుకమ్మ ఆట పాటలు పాడి ఉద్యమ స్ఫూర్తిని కొనసాగిస్తారని కన్వీనర్ తాడిశెట్టి క్రాంతికుమార్ తెలిపారు.

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం



**వరంగల్ వాయిస్, వరంగల్ :** నగరంలోని 36వ డివిజన్ చింతల్ జేబీ నగర్ లో 20వ తేదీ శనివారం బ్రహ్మాండం శ్యాంసుందర్ మరణించారు. ఈ విషయం స్థానికుల ద్వారా తెలుసుకొని మంగళవారం వారి ఇంటికి సామాజిక వేత్త, సుస్మిత గార్డెన్ యజమాని ఎల్ శ్రీనివాస్ వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. బాధిత కుటుంబానికి 50 కిలోల బియ్యం అందజేశారు.

## 26న మెగా రక్తదాన శిబిరం

**వరంగల్ వాయిస్, న్యూ శాయంపేట :** “భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరీ విముక్తి కోసం” పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ అలియాస్ చిట్యాల ఐలమ్మ జయంతి సందర్భంగా ఈ నెల 26న రజక ఉద్యోగుల సంక్షేమ సంఘం (ఆర్ఈ డబ్ల్యూఎస్ )ఉమ్మడి వరంగల్ జిల్లా వారి ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం ఉదయం 10:00 గంటలకు చిట్యాల ఐలమ్మ భవనం న్యూశాయంపేటలో ఏర్పాటు చేయడం జరిగిందని రజక ఉద్యోగుల సంక్షేమ సంఘం నాయకులు తెలిపారు. రక్త దానం చేయు (చిట్యాల ఐలమ్మ భవనం న్యూ శాయంపేట)నకు వచ్చి రక్తదానం చేయగలరన్నారు. “అన్ని దానాల్లోకెల్లా రక్త దానం మిన్న” ప్రస్తుత రోజులలో ఎంతోమంది చిన్న పిల్లలు రక్తహీనత వ్యాధితో భాధపడుతున్నారని, మీరు రక్త దానం చేయటం వలన ఎంతోమంది అభాగ్యులను ఆదుకున్నవారవుతారని తెలిపారు. వివిధ సంఘటనల్లో గాయపడిన వారికి తీవ్ర రక్తస్రావం జరిగి ప్రాణాలు కోల్పోయే అవకాశాలు ఉన్నాయి కాబట్టి, అలాంటి వారి ప్రాణాలకు మనం ఇచ్చే రక్తం ఉపయోగపడుతుందన్నారు. ఈ విషయాన్ని రజక ఉద్యోగుల సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వి.కొమురల్లి, ప్రధాన కార్యదర్శి పతంగి సమ్మయ్య, ప్రచార కార్యదర్శి ధర్మారం శోభన్, కార్యవర్గ సభ్యులు రక్తదానం చేయగలరని రక్త దాతాలను కోరుతున్నారు.

# చంద్రక్క ముక్తార్ పాషాల ఆశయాలను కొనసాగిద్దాం

### ఖిలా వరంగల్‌లో సంస్మరణ సభ



**వరంగల్ వాయిస్, ఖిలా వరంగల్ :** సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో శ్రీకాకుళ సాయుధ రైతాంగ పోరాట నాయకురాలు కామ్రేడ్ పైలా చంద్రక్క, సీపీఐఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ కేంద్ర నాయకుడు కామ్రేడ్ ముక్తార్ పాషాల నాలుగో సంస్మరణ సభ మంగళవారం వరంగల్ నగరంలోని ఖిలా వరంగల్ పడమరకోట అమరవీరుల స్థూపం వద్ద ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు జరుపుకున్నారు. ముందుగా వీరిద్దరిని స్మరిస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించి విప్లవ జోహార్లు తెలిపారు. అనంతరం జరిగిన కార్యక్రమానికి న్యూడెమోక్రసీ నాయకులు రాచర్ల బాలరాజు అధ్యక్షత వహించగా పార్టీ జిల్లా నాయకులు గంగుల దయాకర్ మానవ హక్కుల వేదిక జిల్లా నాయకులు బండి కోటేశ్వరరావు లు మాట్లాడారు. కామ్రేడ్ పైలా చంద్రక్క ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోని శ్రీకాకుళం జిల్లాలో జన్మించిందని, రైతు కూలి సంఘంలో కార్యకర్తగా చేరి సారా వ్యతిరేక పోరాటంలో, సాగునీరు, తాగునీరు కోసం జరిగిన ఉద్యమాల్లో పాల్గొనడమే కాక భూస్వాముల దోపిడికి భూముల ఆక్రమణకు వ్యతిరేకంగా నిలబడి ప్రజలకు భూములు పంచిందని వారు తెలిపారు. నాటి ప్రభుత్వం నిర్బంధ విధానాలు అనుసరిస్తున్న క్రమంలో పార్టీ సాయుధ దళ సభ్యురాలిగా కమాండర్ గా పనిచేసి సాయుధ రైతాంగ పోరాటంలో పాల్గొన్నదని వారన్నారు. న్యూ డెమోక్రసీ కేంద్ర కమిటీ సభ్యులు అయిన కామ్రేడ్ ముక్తార్ పాషా రాజీలేని రాజకీయ సైదాంతిక పోరాటాలు నిర్వహించారని, సింగరేణి కార్మికుల కోసం జరిగిన కార్మిక ఉద్యమాలలో ప్రత్యక్షంగా పాల్గొన్నారు. బయ్యారం ఏరియాలో టైల్స్ కార్మికుల వేతనాల కోసం ఉద్యమాలు నిర్వహించారని వారు గుర్తు చేసుకున్నారు. పైన తెలిపిన కామ్రేడ్స్ ఈ దేశ బడా భూస్వామ్య,పెట్టుబడుదారీ, సామ్రాజ్యవాద దోపిడీకి వ్యతిరేకంగా జరుగుతున్న విప్లవ ప్రజా ఉద్యమాలలో తమ వంతు పాత్ర నిర్వహించి అమరులయ్యారని వారు అందించిన ఆశయాలను కొనసాగిస్తామని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ ప్రజా సంఘాల నాయకులు నలిగంటి విజయపాల్, సాంబయ్య, ఇనుముల కృష్ణ, గద్దల ప్రభాకర్, రాజేందర్ రాజు, మైదం పాణి, ఎండీ అక్బర్, మన్నె నారాయణ, ఏలియా, పసునూరి రాజు, బండి వెంకటేశ్వర్లు, పాలకుర్తి సత్యనారాయణ, వేణుమాధవ్, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులు పౌష్టికాహారాన్ని భుజించాలి



**వరంగల్ వాయిస్, డోర్నకల్ :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళా, చిన్నారులు, గర్భిణులు, బాలింతల సంక్షేమం కోసం అంగన్వాడీ కేంద్రాల ద్వారా పోషకాహారం అందజేస్తున్నట్లు సీడీపీఓ లక్ష్మీ తెలిపారు. ఉయ్యాలవాడ సెక్టార్ పరిధిలో జరిగిన కార్యక్రమంలో గర్భిణీలకు శ్రీమంతాలు, చిన్నారులకు అన్నప్రాసనలు, అక్షరాభ్యాసాలు, పోషకాహారంపై అవగాహన సదస్సులు నిర్వహించారు. పోషణ మాసోత్సవాలల్లో భాగంగా ఆర్థిక పరిస్థితుల కారణంగా పిల్లలకు పౌష్టికాహారం అందించలేకపోతున్న కుటుంబాలకు తగిన జాగ్రత్త శ్రద్ధ లాంటివి కలిగించి పోషకాహారం అందిస్తున్నామన్నారు. బాలింతలకు తగిన వైద్యం అందించేలా చూడడం, ఆరోగ్యంగా ఉండేందుకు కౌన్సిలింగ్ ఇస్తూ రక్తహీనత, పర్యావరణ పరిరక్షణ, వ్యక్తిగత పరిశుభ్రత వంటి అంశాలపై అవగాహన కల్పిస్తున్నామని వివరించారు. పిల్లలకు ఆటలు, పాటలు, మాతృ పోషణ తక్కువ బరువు, ఎత్తు పౌష్టికాహారం లోపం ఉన్న పిల్లలకు, కిషోర్ బాలికలకు సూచనలు చేస్తున్నామని తెలిపారు. సూపర్ వైజర్ శారద, క్లస్టర్ పరిధిలోని అన్ని సెంటర్ల అంగన్వాడీ టీచర్లు, ఏఎన్ఎం, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## స్వచ్ఛమైన మంచినీరు సరఫరా చేయాలి




**వరంగల్ వాయిస్, పరకాల :** తెలంగాణ ప్రభుత్వం మిషన్ భగీరథ పథకం ద్వారా పరకాల నడికూడ మండలాల 24 గ్రామాలలో మంచినీటి సహాయకులకు ఏర్పాటు చేసిన నాలుగు రోజుల శిక్షణ కార్యక్రమానికి ఎంపీడీఓ పెద్ది ఆంజనేయులు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రజలు ఆరోగ్యంగా ఉండాలంటే ముఖ్యంగా స్వచ్ఛమైన మంచినీటిని సేవించాలన్నారు. అందుకోసం గ్రామంలో మంచినీటి సహాయకులను గుర్తించి వారికి నాలుగు రోజుల శిక్షణ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. అందరూ ఈ శిక్షణ కార్యక్రమానికి తప్పనిసరిగా హాజరై గ్రామంలో ప్రజలకు స్వచ్ఛమైన మంచినీరు సరఫరా చేయాలన్నారు. మొదటి రోజు శిక్షణలో భాగంగా హైదరాబాద్ రాజేంద్ర నగర్ లో శిక్షణ పొందిన కె.చంద్రశేఖర్ పైపులైన్ లీకేజీ, రిపేర్, రిపబ్లిక్ మెంట్లపై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్డ బ్ల్యూఎస్ డిప్యూటీ ఈఈ మధుకుమార్, ఏఈఈ రమణయ్య, మండల పంచాయతీ అధికారి ఇమ్మడి భాస్కర్, గ్రిడ్ ఏఈ నాగరాజు, నడికూడ పరకాల మండలాలకు సంబంధించిన మంచినీటి సహాయకులు హాజరయ్యారు.

# విద్యార్థులకు షీ టీం అవగాహన సదస్సు



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** నేరాలు, అఘాయిత్యాలు పెరుగుతున్న నేటి కాలంలో నేరాలు అదుపులో విద్యార్థులు కీలక పాత్ర పోషించాలని, జాగ్రత్తతో మెలగడం వల్ల నేరాలను అదుపు చేయవచ్చని షీ టీం సీఐ సుజాత అన్నారు. మంగళవారం హనుమకొండలోని సుమతిరెడ్డి ఇన్ స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో ఎన్ఎస్ఎస్ అవతరణ దినోత్సవ సందర్భంగా పలు రకాల సామాజిక అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా షీ టీం ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో షీ టీం సీఐ సుజాత మాట్లాడుతూ నేరాలు అఘాయిత్యాలు పెరుగుతున్న నేటి కాలంలో నేరాలు అదుపులో విద్యార్థులు కీలక పాత్ర పోషించాలని, జాగ్రత్తతో మెలగడం వల్ల నేరాలను అదుపు చేయవచ్చని సుమతి రెడ్డి ఇన్ స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఫర్ ఉమెన్ 500కి పైగా విద్యార్థులను సైబర్ నేరాలు, మహిళలపై అత్యాచారాలు, విద్యార్థులపై జరుగుతున్న అఘాయిత్యాల పట్ల అవగాహన కార్యక్రమం నిర్వహించామని తెలిపారు. ఈవ్ టీజింగ్ గుడ్ టచ్, బ్యాడ్ టచ్ పై అవగాహన పెంచుకోవాలన్నారు. ముఖ్యంగా అమ్మాయిలు ఫేస్ బుక్, ఇన్ స్టాగ్రామ్ లాంటి సోషల్ మీడియాలో వ్యక్తిగత ఫొటోలు, వివరాలు పంచుకోవడం జాగ్రత్త వహించాలని సైబర్ నేరాలపై అవగాహన కలిగించారు. సైబర్ నేరాలు జరిగితే టోల్ ఫ్రీ నెంబర్ 1930కి ఫిర్యాదు చేయాలని సూచించారు. మహిళలకు ఎవరి నుండైనా ఇబ్బందులకు గురైనప్పుడు కుటుంబ సభ్యులతో పంచుకోవాలని, ధైర్యంగా ఈ క్రింది ఫోన్ నెంబర్లకు సమాచారం ఇవ్వాలని 8712685257, 8712685142, 8712685270లకు వాట్సాప్ ద్వారా కానీ నేరుగా ఫోన్ చేసి కానీ, ఫిర్యాదు చేయాలన్నారు. ఫిర్యాదు చేసిన వివరాలను గోప్యంగా ఉంచి నేరస్తులకు కౌన్సిలింగ్ ఇచ్చి చర్య తీసుకుంటామని వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ రాజశ్రీ రెడ్డి, కళాశాల ఎన్ఎస్ఎస్, ఈసీఈ బ్రాంచ్ హెడ్ డాక్టర్ కె.మహేందర్ శర్మ, అనేక సేవ ధృక్పథమైన విషయాలను వివరించి ఎన్ ఎస్ ఎస్ ద్వార సమాజానికి చేసే సేవ కార్ర్యమాలు వివరించారు. ఈ కార్ర్యమంలో విద్యార్దులు సామాజిక విషయాల గురించి అవగాహన నాట్య రూపంలో, కళల రూపంలో చేసి అలరించారు. కోఆర్డినేటర్ శశి కుమార్ రెడ్డి, రవికిరణ్, సోషల్ మీడియా ఇంచార్జి షీ టీం సిబ్బంది అయిన భాస్కర్ హెడ్ కానిస్టేబుల్, రామ్‌రెడ్డి, విద్యార్థుల పాల్గొన్నారు.

# సామాజిక పరివర్తనలో యువత పాత్ర కీలకం

## క్రీడా పోటీల ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే నాయిని




**వరంగల్ వాయిస్, హనుమకొండ :** స్వామి వివేకానంద సిద్ధాంతాలను అనుసరించి ఎందరో గొప్పవారిగా ఎదిగారని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యుడు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం హనుమకొండ జవహర్ లాల్ నెహ్రూ స్టేడియం (ఫుట్ బాల్ గ్రౌండ్) లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లా యువజనోత్సవాలు-2025 కార్యక్రమాన్ని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యుడు నాయిని రాజేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ సామాజిక పరివర్తనలో యువత కీలక పాత్ర పోషించే సమాజాన్ని స్వామి వివేకానంద ఊహించారని అన్నారు. మేధస్సును పెంపొందించడమే కాకుండా, నైతిక విలువలను పెంపొందించే విద్యను అందించడాన్ని ఆయన నమ్మాడని అన్నారు. స్వామి వివేకానంద యువజన దినోత్సవం యువ మనస్సులను, వారి శక్తిని, అభిరుచిని, నిర్మాణాత్మక, పరివర్తనాత్మక ప్రయత్నాల వైపు మళ్లించడానికి ప్రేరేపించడానికి ఒక వేదికగా ఉపయోగపడుతుందని ఎమ్మెల్యే నాయిని పేర్కొన్నారు.స్వామి వివేకానంద సిద్ధాంతాలను అనుసరించి ఎందరో గొప్పవారిగా ఎదిగారు. వారి సిద్ధాంతాలను ఆదర్శంగా తీసుకొని హనుమకొండ జిల్లా వేదికగా జరుగుతున్న ఈ క్రీడల్లో విద్యార్థులందరూ ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయిలో హనుమకొండ జిల్లాకు ప్రత్యేక పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. వచ్చే ఏడాది నాటికి ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలు (సమావేశాలకు) ఎంతో సుందరంగా నిర్మించుకున్న కాళోజి కళాక్షేత్రం వేదికగా నిలుస్తుందని ఎమ్మెల్యే తెలిపారు. యువజనోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులకు క్రీడాకారులందరికీ ఎమ్మెల్యే అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్, జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షుడె అజీజ్ ఖాన్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు, కార్పొరేటర్లు వేముల శ్రీనివాస్, గుంటి రజిత శ్రీనివాస్, జిల్లా క్రీడా శాఖ అధికారులు, క్రీడాకారులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం

## బీజేపీ వరంగల్ ఎస్సీ మోర్చా నిరసన



**వరంగల్ వాయిస్, వరంగల్ :** భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండేటి శ్రీధర్ ఆదేశాల మేరకు మంగళవారం వరంగల్ జిల్లా ఎస్సీ మోర్చా జిల్లా మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మాదాసు రాజు ఆధ్వర్యంలో కాశిబుగ్గ అంబేద్కర్ విగ్రహం వద్ద వినతి పత్రం ఇస్తూ నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. ముఖ్యఅతిథిగా బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు వరంగల్ జిల్లా ప్రభారి బన్న ప్రభాకర్ మాట్లాడుతూ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అమెరికా పర్యటనలో భాగంగా భారతదేశ బడుగు, బలహీన వర్గాల రిజర్వేషన్లు తమ గవర్నమెంట్ వచ్చాక రిజర్వేషన్లు రద్దు చేస్తామని దేశ ప్రతిష్టకు భంగం కలిగించే విధంగా మాట్లాడారు. ఈ వ్యాఖ్యలపై భారతదేశ ప్రజలకు వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఉసిల్ల దయాకర్, జిల్లా ఉపాధ్యక్షులు పోలేపాక జనార్ధన్, జిలకర వీరస్వామి, దామెర సదానందం, మైదం వీరస్వామి, జన్ను రవి, సీనియర్ నాయకులు జన్ను ఆరోగ్యం, దండు చక్రపాణి ,తగరపు వీరస్వామి, జన్ను కుమార్, మైదం సుదర్శన్, కార్యదర్శులు మారుమాల ప్రవీణ్, మంతెన అనిత, పోలేపాక నవీన్, బొట్ల వినయ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిరుపేదల ఇళ్లు కూల్చిన అధికారులు

## సీపీఐ ఆధ్వర్యంలో నిరసన




**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** 20 ఏళ్లుగా నివాసం ఉంటున్న నిరుపేదల ఇళ్లు కూల్చిన అధికారులు యథేచ్ఛగా ప్రభుత్వ భూములను కబ్జా చేసి విక్రయించిన భూ కబ్జా దారులపై చర్యలు తీసుకోవాలంటూ సీపీఐ ఆధ్వర్యంలో మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం ఎదుట పార్టీ శ్రేణులు ఆందోళనకు దిగారు. అధికారులకు వ్యతిరేకంగా పార్టీ శ్రేణులు నినాదాలు చేశారు. సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి అజయ్ సారధి రెడ్డి మాట్లాడుతూ పట్టణంలో గత 20 ఏళ్ల క్రితం పలు కాలనీలు ఏర్పడ్డాయని, ఇళ్లు నిర్మించుకొని నిరుపేదలు జీవనం కొనసాగిస్తుంటే అధికారులు ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా పేదల ఇళ్లు కూల్చడం దుర్మార్గమన్నారు. ప్రభుత్వ స్థలాలను యథేచ్ఛగా కబ్జా చేసి పెద్ద పెద్ద భవంతులను నిర్మించుకున్న బడా బాబులు జోలికి వెళ్లకుండా పేదల ఇళ్లను కూల్చిన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కొంద నాలుకకు మందు వేస్తే ఉన్న నాలుక ఊడిపోయిందన్న చందంగా రెవెన్యూ, మున్సిపల్ అధికారుల చర్యలు ఉన్నాయని ఆరోపించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కూలిపోయిన ఇల్లును, మరమ్మతులు చేసుకుంటుంటే అధికారులు జేసీబీల సహాయంతో ఇళ్లు కూల్చివేయడం విడ్డూరమన్నారు. జిల్లాలో కొనసాగుతోంది ప్రజా పాలనా? ప్రజా వ్యతిరేక పాలనా అని ప్రశ్నించారు. ఈ ప్రాంత ఎమ్మెల్యే, ఎంపీలు చొరవ తీసుకొని పేద ఇళ్లను కూల్చకుండా చూసి, ఇళ్లు కూల్చిన అధికారులపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. పేదల ఇళ్ల జోలికి వస్తే ఉద్యమాలను ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు.

# అభివృద్ధి పనుల ప్రారంభం



**వరంగల్ వాయిస్, కాజీపేట :** పట్టణంలోని 47వ డివిజన్ భవాని నగర్, బాలాజీ నగర్ లో రూ. 40 లక్షల రోడ్లు, డ్రైనేజీలు పనులను పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మంగళవారం ప్రారంభించారు. అనంతరం డివిజన్ లోని లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఇంటిరియల్ కాలనీవాసులు కాలనీ సమస్యలపై ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో మంగళవారం వినతి పత్రం ఇవ్వడం జరిగిందన్నారు. వాళ్ల సమస్యలపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారన్నారు. ఈ కార్యక్రమంలో 62వ డివిజన్ కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్, 63వ డివిజన్ కార్పొరేటర్ విజయశ్రీ రజాలి, మాజీ కార్పొరేటర్ గోల్కొండ రాంబాబు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు అంకూస్, 47వ డివిజన్ అధ్యక్షుడు షేక్ అజ్గర్, మైసారపు సిరిల్ లారెన్స్, ఇప్ప శ్రీకాంత్, దొంగల కుమార్, చిలువేరు విజయభాస్కర్, బర్ల రాజ్ కుమార్, కొమరవెల్లి రమేష్, బబ్లు, నికుంజన వక్కల లక్ష్మి, మానస, మధు, బుసపాక శ్రీనివాస్, పోగుల శ్రీనివాస్, జరిపోతుల వెంకన్న, భాను, మాతంగి స్వామి, బండారి రాజేందర్, రాము, నర్సింగరావు, దార్ల రాజ్ కుమార్, యాదగిరి, వీరేష్, బాలాజీ నగర్, భవాని నగర్, ఇంపీరియల్ కాలనీ, కమిటీ సభ్యులు, పెద్దలు పాల్గొన్నారు.

# ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

**వరంగల్ వాయిస్, పర్వతగిరి :** మండలంలోని దూపతాండ శివారు ఆకేరు వాగులో అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న కొంతమందిని అరెస్టు చేసి ట్రాక్టర్లను స్టేషన్ కు తరలించినట్లు పర్వతగిరి పోలీసులు తెలిపారు. మండలానికి చెందిన రాయపురం రమేష్, రాయపురం ప్రశాంత్ మాదుగుల రాజులకు సంబంధించిన మూడు ట్రాక్టర్లను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు వారు తెలిపారు.

# మృతుడి కుటుంబానికి బియ్యం అందజేత



**వరంగల్ వాయిస్, చెన్నారావుపేట :** మండలంలోని అక్కల్ చెడ (కట్టయ్య పెల్లి)గ్రామంలో ఇటీవల మరణించిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు బొంత కొమురయ్య మృతి పట్ల గ్రామ కాంగ్రెస్ నాయకులు విచారం వ్యక్తం చేశారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించిఆయన కుమారుడు బొంత కుమార్ కు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు 50 కేజీల బియ్యాన్ని కాంగ్రెస్ నాయకులు అందించారు. ఈ కార్యక్రమంలో వీరి వెంట గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు పులిశెరు రాజేందర్, మాజీ సర్పంచ్ తూటి పావని రమేష్, మాజీ ఉప సర్పంచ్ బాణోత్ వీరన్న నాయక్, కరుణాకర్ రెడ్డి, బదావత్ వీరు నాయక్, ముత్యం భద్రయ్య, పెద్దమ్మల రాజేందర్, ఇస్లావత్ స్వామి, ఆకుల అశోక్, షేక్ కయాజ్, తేజావత్ శివ, సురేష్, జిడ్డి బాబు, రాంచంద్రు, భూపాల్, స్వామ్యా రాకేష్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# వైద్యులు ప్రజలకు అందుబాటులో ఉండాలి



**వరంగల్ వాయిస్, తొర్రూరు :** పట్టణ కేంద్రంలోని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ ఈరసాని సుధాకర్ రెడ్డి, జిల్లా యూనిట్ అధికారి అనుసూరి పురుషోత్తంలు ఆకస్మికంగా ఆస్పత్రిని సందర్శించారు. ఈ సందర్భంగా వారు ఇద్దరు సంయుక్తంగా మాట్లాడుతూ మండల కేంద్రం పరిధిలోని గ్రామాల్లో ప్రజలు జ్వరాలు, డెంగీ, చికెన్ గున్యా, మలేరియా, ఇతరత్రా వ్యాధుల బారిన పడకుండా వైద్య సిబ్బంది అవగాహన కల్పించాలన్నారు. వైద్య సిబ్బంది అందరూ సక్రమంగా విధులు నిర్వహించుకుంటూ ప్రజలకు, వ్యాధిగ్రస్తులకు అందుబాటులో ఉండాలని సూచించారు. ఆస్పత్రి ఆవరణంలోని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వైద్యం కోసం వచ్చిన ప్రజలకు మెరుగైన వైద్యాన్నిఅందించాలని సూచించారు. అనంతరం ల్యాబ్ ను, వ్యాక్సినేషన్ గదిని, మెడిసిన్ గదిని, ప్రసూతి గదిని, ఆస్పత్రిలో ఉన్న వివిధ రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రియాంక, డాక్టర్ మానస, సూపర్ వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా అధ్యక్ష పదవి కేటాయిస్తే సైనికుడిలా పని చేస్తా

## రావుల వెంకట రమేష్ గౌడ్



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా తనకు అవకాశం ఇస్తే జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి సైనికుడి లాగా పనిచేస్తానని టీపీసీసీ గీత సెల్ సెక్రటరీ రావుల వెంకట రమేష్ గౌడ్ సీఎం రేవంత్ రెడ్డిని కోరారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేశానని తెలిపారు. బీసీ బిడ్డగా, గౌడ సామాజిక వర్గానికి చెందిన నన్ను వరంగల్ జిల్లా అధ్యక్ష పదవికి అర్హుడిగా సూచించి తన నియామకానికి వరంగల్ జిల్లా ఇంచార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా మంత్రి కొండా సురేఖ, సీతక్క, వరంగల్ పార్లమెంటు సభ్యురాలు కడియం కావ్య, ఉమ్మడి వరంగల్ జిల్లా శాసనసభ్యులు, కార్పొరేషన్ చైర్మన్లు సహకరించాలని వెంకట రమేష్ గౌడ్ విజ్ఞప్తి చేశారు.

# లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి

## హనుమకొండ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ షుకూర్



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** హనుమకొండ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని డ్రంకెన్ డ్రైవ్ లో గానీ, డ్రైవింగ్ లైసెన్స్ లేని కేసులు, మైనర్ డ్రైవింగ్ కేసులలో దొరికి మీ వాహనం సీజ్ చేయబడితే ఈ నెల 28 వరకు హనుమకొండ సెకండ్ క్లాస్ కోర్టులో "లోక్ అదాలత్" నిర్వహించడం జరుగుతుంది. కాబట్టి, మీ పై కానీ, మీకు తెలిసిన వాళ్ల పై గాని ఏమైనా కేసులు ఉంటే, మీరు కోర్టుకు హాజరైనట్లయితే ఆ కేసును పూర్తిగా క్లోజ్ చేయబడుతుందని హనుమకొండ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ షుకూర్ తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం ట్రాఫిక్ ఇన్ స్పెక్టర్ షుకూర్ మాట్లాడుతూ ఈ నెల 28 వరకు నిర్వహించే లోక్ అదాలత్ కు డ్రంకెన్ డ్రైవ్ కేసులు ఉన్నవారు. వారి ఆధార్ కార్డ్ జిరాక్స్, వెహికల్ డాకుమెంట్స్ తీసుకురావాలన్నారు. డ్రైవింగ్ లైసెన్సు లేని కేసులు ఉన్నవారు ఆధార్ కార్డ్, మీ సేవ లో లైసెన్సు కోసం దరఖాస్తు చేసుకున్న రశీదు తీసుకుని రావాలని సూచించారు. అలాగే మైనర్ డ్రైవింగ్ కేసులకు సంబంధించిన కేసులు ఉన్నవారు బర్త్ సర్టిఫికెట్ లేక టెన్త్ మెమో మొదలైనవి తీసుకుని రావాలన్నారు. ఈ "లోక్ దాలత్"లో తక్కువ జరిమానాతో క్లోజ్ చేసుకోవచ్చని కాబట్టి, ఈ అవకాశాన్ని కేసులు ఉన్న ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఇన్ స్పెక్టర్ సూచించారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** మర్కజి హైస్కూల్‌లో 1996-97 బ్యాచ్ 10వ తరగతి పూర్వ విద్యార్థుల విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా నాటి సంగతులను నెమరు వేసుకున్నారు. ఆ విద్యా సంవత్సరం తమకు విద్యాబోధన చేసిన ఉపాధ్యాయులను విద్యార్థులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ గత 28 సంవత్సరాల క్రితం తాము పదో తరగతి వరకు ఈ పాఠశాలలో చదివామని, అప్పటి మధుర స్మృతులు, తీపి సంఘటనలు గుర్తుకు వస్తున్నాయని, వాటిని నెమరు వేసుకొని ఆనందిస్తున్నామన్నారు. ఈనాటి కలయిక మరపురానిదని వారు పేర్కొన్నారు. విద్యా బోధన చేసిన గురువులకు సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు విద్యాబోధనలు అందించిన కొమురయ్య, పిచ్చయ్య శాస్త్రి, భిక్షపతి, శ్రీనివాస్ లను సన్మానించారు. అలాగే ఈ కార్యక్రమం విజయవంతం అయ్యేందుకు సహాయ సహకారాలు అందించిన పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రామారావును, అలాగే వైస్ ప్రిన్సిపల్ వాసును కూడా సన్మానిస్తున్నట్లు వారు తెలిపారు. పాఠశాల పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## పౌష్టికాహారంపై అవగాహన అవసరం



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** పోషణ మాసం సందర్భంగా మంగళవారం హనుమకొండ ఐసీడీఎస్ ప్రాజెక్ట్ స్థాయిలో ఉన్న హనుమకొండ, కాజీపేట మండలం నక్కలగుట్ట కమిటీ హాల్ లో పోషణ మేళా సీడీపీఓ విశ్వజ అధర్వంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీఓ విశ్వజ మాట్లాడుతూ 7వ జాతీయ పోషణ మాసం జరుపుకుంటున్నామని, ఈ నెలలో ప్రతిరోజు అంగన్వాడీ కేంద్రాలలో షెడ్యూల్ ప్రకారం కార్యక్రమాలు నిర్వహిస్తూ లబ్ధిదారులకి పౌష్టికాహారం మీద అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. అంగన్వాడీ పూర్వ ప్రాథమిక పాఠశాలలో భాగంగా పిల్లలందరికీ ప్రీస్కూల్ నిర్వహించి, అంగన్వాడీ సెంటర్లలో ప్రీస్కూల్ పిల్లల ఎన్రోల్మెంట్ శాతాన్ని పెంచాలని సూచించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా సంక్షేమ శాఖ అధికారి రాజమణి మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలందరూ పౌష్టికాహారం తీసుకుంటూ, కచ్చితంగా క్యాల్షియం, ఐఎఫ్ఏ మాత్రలు వాడాలని, ఆరోగ్యవంతమైన శిశువుకి జన్మనివ్వాలని తెలిపారు. ఈ మీటింగ్ లో గర్భిణీలకు సీమంతాలు, చిన్నారులకు అక్షరాభ్యాసం చేశారు. ఈ మీటింగ్‌లో జిల్లా పోషణ అభియాన్ కోఆర్డినేటర్ సుమలత, ఈఓ సింధు, డీపీఏ స్వాతి, హనుమకొండ ప్రాజెక్ట్ సూపర్ వైజర్లు, గర్భిణీలు, చిన్నారులు, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## యువ టూరిజం క్లబ్ రిజిస్ట్రేషన్లు పూర్తి చేయండి



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** జిల్లాలోని అన్ని విద్యా సంస్థల్లో సెప్టెంబర్ 27లోగా యువ టూరిజం క్లబ్ రిజిస్ట్రేషన్లు పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ సూచించారు. హనుమకొండ జిల్లా టూరిజం ప్రమోషన్ కౌన్సిల్ సమావేశం మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగింది. జిల్లా టూరిజం అధికారి ఎం.శివాజీ అధ్యక్షతన జరిగిన సమావేశంలో కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయాలని అన్నారు. వంగర టూరిజం ప్రాజెక్టు పనులు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. టూరిజం సెక్రటరీ ఆదేశాల ప్రకారం హైస్కూల్ చదువుతున్న విద్యార్థుల నుంచి ఉన్నత విద్యా వరకు అన్ని విభాగాల్లో టూరిజం క్లబ్ లు ఏర్పాటు చేయాలని జిల్లా విద్యా శాఖ అధికారులను ఆదేశించారు. అనంతరం జిల్లా టూరిజం శాఖ అధికారి ఎం.శివాజీ మాట్లాడుతూ జిల్లాలో ఏకో టూరిజం, ఇతర ప్రాజెక్టులు అటవీ శాఖ అధికారుల సమన్వయంతో ప్రాజెక్టులు పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పురావస్తు శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ మల్లు నాయక్, కేంద్ర పురావస్తు శాఖ అధికారి మల్లేశం, విద్యా శాఖ అధికారి వాసంతి, ఆర్టీసీ మేనేజర్ ధరం సింగ్, టూరిజం డీఈ ఎం.ధనరాజ్, ఇంటర్మీడియట్ బోర్డు అధికారి గోపాల్, ఫారెస్ట్ డిపార్ట్ మెంట్ నుంచి భిక్షపతి, నీటి పారుదల శాఖ నుంచి రామ్మోహన్, అధికారులు పాల్గొన్నారు.

## రేపు కేయూ మహిళా ఇంజినీరింగ్ కాలేజీ వ్యవస్థాపక దినోత్సవం

**వరంగల్ వాయిస్, కేయూ :** కాకతీయ విశ్వవిద్యాలయ మహిళా ఇంజినీరింగ్ కళాశాల 11వ వ్యవస్థాపక దినోత్సవం రేపు ఉదయం 9.30 నిమిషాలకు, విశ్వవిద్యాలయ సెనెట్ హాల్ లో నిర్వహిస్తునట్టు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.భిక్షాలు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. వైస్ ఛాన్సలర్ ఇంచార్జి కరుణ వాకాటి ముఖ్య అతిథిగా విచేస్తారని, ప్రత్యేక అతిథులుగా సెంట్రల్ జోన్ డీసీపీ షేక్ సలీమా, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్ పర్సన్ డాక్టర్ ఎస్.నాగవాణి, గౌరవ అతిథులుగా రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి, పాలక మండలి సభ్యులు ఆచార్య బి.సురేష్ లాల్, డాక్టర్ ఎన్.సుదర్శన్, డాక్టర్ బి.రమ, డాక్టర్ చిర్రా రాజు వ్యవహరిస్తారని, కన్వీనర్ గా ప్లేస్ మెంట్ సెల్ డైరెక్టర్ బి.కిరణ్ కుమార్ ఉంటారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.భిక్షాలు పేర్కొన్నారు.

# దామగుండం అడవిని కాపాడుకుందాం

### డీఎస్ఏ రాష్ట్ర కన్వీనర్ శ్రవణ్ పిలుపు




**వరంగల్ వాయిస్, హనుమకొండ :** దేశ భద్రత పేరుతో ఇండియన్ నేవీ దామగుండం రిజర్వ్ అడవుల్లో లో ఫ్రీక్వెన్సీ రాడార్ స్టేషన్ ను ఏర్పాటు చేయడాన్ని నిరసిస్తూ మంగళవారం హనుమకొండలోని అశోక జంక్షన్ వద్ద డెమోక్రటిక్ స్టూడెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిరసన తెలియజేశారు. ఈ నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ ఆ సంఘ రాష్ట్ర కన్వీనర్, కోకన్వీనర్లు శ్రావణ్, గణేష్ లు మాట్లాడతూ దాదాపు మూడు వేల ఎకరాల్లో విస్తరించి ఉన్న దామగూడెం అడవిలో వన్య ప్రాణులు, ఔషధ మొక్కలతో పాటు కొన్ని లక్షల చెట్లు ఉన్న ఈ దామగుండం రిజర్వు ఫారెస్ట్ భూములను నరికి వేస్తూ ఆ స్థలంలో ఇండియన్ నేవీకి చెందిన లోఫ్రీక్వెన్సీ రాడార్ స్టేషన్ ను ఏర్పాటు చేయడం వలన ఆ ప్రాంతంలో పర్యావరణం దెబ్బ తీనడమే కాకుండా, ఆ అడవిని నమ్ముకొని జీవిస్తున్న ప్రజలు ఉపాధిని కోల్పోతారని అన్నారు. ఒక వైపు దేశంలోని ఢిల్లీ లాంటి రాష్ట్రాలు కాలుష్యం వల్ల తీవ్ర అనారోగ్యానికి శ్వాస సంబంధిత వ్యాధిలకు గురవుతున్న ఈ తరుణంలో అడవులను పెంచడం పక్కన బెట్టి ఉన్న సహజమైన వైవిధ్యమైన అడవులను నరికి వేస్తూ రాడార్ స్టేషన్ నిర్మించడం అనేది ప్రజా వ్యతిరేక చర్య అని మండిపడ్డారు. అభివృద్ధి చెందిన అమెరికా, చైనా, దుబాయ్ లాంటి ఇతర దేశాలు ఎడారులను సైతం ఆడవులుగా మారుస్తుంటే కేవలం మన దేశంలో మాత్రం అందుకు భిన్నంగా అడవులను నాశనం చేస్తున్నారని అన్నారు. ఇలాంటి ప్రాజెక్టులును ప్రజలు, సైంటిస్టులు, ప్రకృతి ప్రేమికులు వ్యతిరేకించిన ప్రతి సారి ఇది దేశ భద్రతకు సంబంధించిన విషయం అని మొత్తం సమస్యనే పక్క దారి పట్టిస్తున్నారని తెలిపారు. ఇప్పటికే మన ఇళ్లలో ప్లాస్టిక్ చెట్లను పెట్టుకునే స్థాయికి వెళ్లామంటే రానున్నరోజుల్లో ప్రకృతిలో జరిగే విధ్వంసాలను గుర్తు చేసుకుంటూ ఇటీవల కేరళ రాష్టంలోని వయనాడ్ ప్రాంతంలో ప్రకృతి వైపరీత్యం లాంటి ఘటనలు మళ్లి మళ్లీ జరగకుండా మనం అడవులను, ప్రకృతిని రక్షించుకోవాలన్నారు. అలాగే ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి హనుమకొండ జిల్లా కన్వీనర్ ఉప్పుల శివ, శరత్ లు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు అనిల్, అభినయ్, శిరీష, చందన, కళ్యాణి, జయరాం, అభిషేక్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రశస్త్ యాప్ పై అవగాహన సదస్సు



**వరంగల్ వాయిస్, చెన్నారావుపేట :** మండల కేంద్రంలో అన్ని పాఠశాలల్లో ఉన్న దివ్యాంగులను గుర్తించే ప్రశస్త్ యాప్ పై అవగాహన కోసం మండల పరిధిలోని అన్ని యాజమాన్య పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కమ్యూనిటీ మొబలైజేషన్ ఆఫీసర్ కుడికాల సుభాష్, జిల్లా ఆకాడమిక్ మోనిటరింగ్ ఆఫీసర్ ఉంగ్రాతి సుజన్ తేజ హాజరై విద్యార్థుల లక్షణాలను బట్టి దివ్యాంగులను గుర్తించాలని సూచించారు. మండలవిద్యాశాఖాధికారి రత్నమాల మాట్లాడుతూ ప్రతి విద్యార్థిని సంబంధిత ప్రశస్త్ యాప్ లో పేర్కొన్న అంశాల ఆధారంగా దివ్యాంగత ఉందా లేదా అనేది గుర్తించాలని పేర్కొన్నారు. ఎంపీడీఓ శ్రీవాణి మాట్లాడుతూ ఈ ప్రశస్త యాప్ ద్వారా ఉపాధ్యాయులు మొదట విద్యార్థులను వారి లక్షణాలను బట్టి గుర్తిస్తే వారి వైకల్యాన్ని బట్టి వారికి సదరం సర్టిఫికెట్ గానీ, వైద్య పరంగా సూచనలను కూడా ఇవ్వవచ్చని తెలిపారు. అలాగే, మంగళవారం కేజీబీవీ పాఠశాలను అధికారులు సందర్శించి తరగతి భోదనను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో చెన్నారవుపేట కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మునుపాటి పాపమ్మ, ప్రధానోపాధ్యాయురాలు జయ, సలీమ్, రవీందర్, భద్రయ్య, తేజస్విని, కిషోర్, రవి, ఈర్య సుధాకర్ రెడ్డి, విజయ్, రవి, వేద ప్రకాష్, హామీదా భాను, శ్రీనివాస్, కట్టస్వామి, జ్యోతి, పవన కుమారి, రాజ్యలక్ష్మి, రాజ్ కుమార్, శ్రావణ్ గోదాదేవి, ఉమాదేవి, పరమేశ్వర్, ఇంద్రసేనా రెడ్డి, నాగేశ్వర చారి, ఇంక్లూజివ్ ఎడ్యుకేషన్ రిసోర్సు పర్సన్స్ మర్రి రాజేష్, వరికోలు శ్రీనివాస్, ఎంఆర్సీ సిబ్బంది అశోక్, స్వప్న, సీఆర్పీలు సంపత్, స్వామి, శిల్ప, మెస్సేంజర్ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## వచ్చే జూన్ నుంచి అందుబాటులోకి నర్మెట ఆయిల్ పామ్

### ఫ్యాక్టరీ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

### ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి



**వరంగల్ వాయిస్, సిద్ధిపేట :** రాష్ట్ర ఆయిల్ ఫెడ్ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ పనులను వేగవంతం చేయాలని, త్వరితగతిన పనులు పూర్తి చేయాలని ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి అధికారులను ఆదేశించారు. నంగునూరు మండలం నర్మెటలో నిర్మిస్తున్న పామాయిల్ ఫ్యాక్టరీ పనులను ఆయిల్ ఫెడ్ అధికారులు జనరల్ మేనేజర్ సుధాకర్ రెడ్డి, ప్రాజెక్ట్స్ మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి, హెచ్ఆర్ మేనేజర్ సత్యనారాయణ, ఇతర అధికారులతో కలిసి ఆయన మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా చైర్మన్ జంగా రాఘవరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ఆయిల్ ఫెడ్ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ పనులను వేగవంతం చేసి వచ్చే జూన్ వరకు రైతులకు అందుబాటులోకి తెచ్చేందుకు త్వరితగతిన పనులు పూర్తి చేయాలన్నారు. అత్యాధునిక టెక్నాలజీ, అన్ని వసతులతో కూడిన ఆయిల్ పామ్ ఫ్యాక్టరీని నర్మెటలో నిర్మించడం జరుగుతుందన్నారు. ఆయిల్ పామ్ ఫ్యాక్టరీలో నూనె ఉత్పత్తి చేయడమే కాదు.. రీఫైనరీని పెట్టి ఫైనల్ ప్రొడక్ట్‌ను ఇక్కడ నుంచే నేరుగా మార్కెట్‌లోకి పంపడం జరుగుతుందన్నారు.

## నేరాలకు పాల్పడితే చర్యలు తప్పవు

### హనుమకొండ ఏసీపీ దేవేందర్ రెడ్డి




**వరంగల్ వాయిస్, హనుమకొండ :** నగరంలో నేరాలకు పాల్పడినట్లయితే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని, నిందితులు ఎంతటి వారైనా వదిలిపెట్టే ప్రసక్తి లేదని హనుమకొండ ఏసీపీ కె.దేవేందర్ రెడ్డి హెచ్చరించారు. మంగళవారం హనుమకొండలోని దీన్ దయాల్ నగర్ కాలనీలో హనుమకొండ, కేయూ ఇన్ స్పెక్టర్లు సతీష్, సంజీవ్ లతో కలసి ఏసీపీ దేవేందర్ రెడ్డి కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. అలాగే సైబర్ క్రైమ్, మైనర్ బాలురు వాహనాలు నడపటం, నేరాలు, అసాంఘిక కార్యకలాపాలు డ్రగ్స్, గంజాయి ఇతర నేరాలు జరుగుతున్నాయని విచారణ చేశారు. ఎవరైనా అనుమానితుల పట్ల స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయవచ్చని స్థానిక కాలనీవాసులకు అవగాహన కల్పించి, పత్రాలు లేని వాహనాలు ఉండగా వాటిని సీజ్ చేయడం జరిగింది. ఏవరైనా అనుమానం కలిగే విధంగా ఉన్నట్లైతే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ తనిఖీలో 15 టూ వీలర్స్, 2 ఆటోలనుని సీజ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో 10 మంది సబ్ ఇన్ స్పెక్టర్లు, 60 మంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



వరంగల్ వాయిస్ Evening Daily
మంగళవారం 24, సెప్టెంబర్ 2024
www.warangalvoice.net

# యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి

## జిల్లా యువతకు వాలీబాల్ పోటీలు
### జిల్లా ఎస్పీ డా.శబరీష్




**వరంగల్ వాయిస్, ములుగు :** జిల్లా కేంద్రంలోని జాకారంలో జిల్లా ఎస్పీ ఆదేశాల అనుసారం డ్రగ్స్ వ్యతిరేక పోరాటంలో భాగంగా ములుగు జిల్లా పోలీస్ వారి ఆధ్వర్యంలో మంగళవారం యువతకు జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీలకు ప్రతి మండలం నుంచి గెలుపొందిన టీంలను తీసుకోవడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా ఎస్పీ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో గల యువత నైపుణ్యం ప్రపంచానికి తెలియాల్సి ఉందని, ఆటలను ఉల్లాసానికే కాకుండా భవిష్యత్తుగా కూడా



తీసుకోవాలన్నారు. జాతీయ స్థాయి అంతర్జాతీయ స్థాయిలో మంచి ప్రతిభ కనబరిచిన వారికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలలో అవకాశాలు కూడా కల్పించడం జరిగిందని తెలియజేశారు. ములుగు జిల్లా యువత మీ గ్రామాల్లో గంజాయిని అమ్మేవారు లేదా సేవించేవారు, ప్రభుత్వ స్థలాల్లో లేదా బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించేవారు ఉంటే వారి సమాచారాన్ని స్థానిక ఎస్సై, సీఐ అధికారులకు అందజేయాలని కోరారు. పోటీలో ఒక జట్టు గెలవాలంటే ఆ జట్టులోని సభ్యులందరూ కలిసికట్టుగా ఉలా పోరాడుతారో ఈ డ్రగ్స్ మహమ్మారిని తరిమికొట్టాలంటే యువత, ప్రజలు, పోలీసులు కలిసికట్టుగా పోరాడితేనే విజయం సాధించగలుగుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఓఎస్డీ ములుగు మహేష్ బిగితే, అదనపు ఎస్పీ ఏఆర్ సదానందం, ములుగు డీఎస్పీ రవీందర్, డీసీఆర్ బీ డీఎస్పీ రాములు, సీఐ ములుగు, సీఐ పస్రా, సీఐ వెంకటాపురం, జిల్లాలోని పలువురు ఎస్ఐలు పాల్గొన్నారు

## డీఎంహెచ్ఓకు ఘన సన్మానం



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** జిల్లా డీఎంహెచ్ఓగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ కె.లలిత దేవిని ఎన్ హెచ్ఎం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా శాలువాతో సన్మానించి పూల చెట్టును అందజేశారు. ఈ సందర్భంగా డీఎంహెచ్ఓ ఉద్యోగుల సమస్యలు తప్పకుండా పరిష్కరించేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని డీఎంహెచ్ఓ ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఎన్ హెచ్ఎం (జాతీయ ఆరోగ్య మిషన్) కార్యక్రమాలు విజయవంతం చేయాలని డాక్టర్ కె.లలిత దేవి ఉద్యోగులను కోరారు. ఈ కార్యక్రమంలో జాతీయ ఆరోగ్య మిషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా, హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి బద్రీ వేణు, స్టేట్ ఎక్జిక్యూటివ్ కమిటీ మెంబర్ తదితరులు పాల్గొన్నారు.

## సమాజ సేవతో వ్యక్తిత్వ వికాసం




**వరంగల్ వాయిస్, వరంగల్ :** ఏవీవీ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి కోడిమాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో 55వ జాతీయ సేవా పథకం దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కోడిమాల శ్రీనివాసరావు మాట్లాడుతూ ఏవీవీ ఎన్ఎస్ఎస్ వలంటీర్లు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహిస్తూ ఏవీవీ ఎన్ఎస్ఎస్ వలంటీర్లు సమాజంలోని వివిధ రకాల రుగ్మతలైన హెచ్ఐవీ ఎయిడ్స్, పల్స్ పోలియో, ఆంటీ డ్రగ్ అవేర్నెస్, పర్యావరణ పరిరక్షణ, ఓటర్ అవేర్నెస్, ఓటు హక్కుపై అవగాహన, సేవ్ సాయిల్, బ్లడ్ డొనేషన్ ,సేవ్ వాటర్ తదితర సమాజ రుగ్మతలపై ప్రజలకు ఎన్ఎస్ఎస్ ద్వారా విద్యార్థుల్లో మంచి అవగాహన కలిగి, ప్రజలకు అవగాహన కలిగిస్తారని, సమాజాభివృద్ధిలో పాటుపడతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ వలంటీర్లు ఫయాజ్, మనన్, శ్రీజ అసత్, శివరాజు, సాత్విక్, నవ్య, శ్రీజ తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛత, పచ్చదనంపై అవగాహన



**వరంగల్ వాయిస్, దేశాయి పేట :** వరంగల్ మహానగర పాలక సంస్థ కమిషనర్ ఆదేశాల మేరకు స్వచ్ఛత హి సేవా-2024లో భాగంగా మంగళవారం 12వ డివిజన్ లోని దేశాయిపేటలో గల నాగార్జున హైస్కూల్ లో విద్యార్థులతో మానవహారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వరంగల్ మహా నగరపాలక సంస్థ సానిటరీ సూపర్ వైజర్ పి.భాస్కర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరంగల్ నగరం స్వచ్ఛదనం-పచ్చదనంగా ఉండేలా ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ముఖ్యంగా విద్యార్థులు స్వచ్ఛత, పచ్చదనం గురించి అవగాహన కలిగి ఉన్నట్లయితే వారు తల్లిదండ్రులకు, చుట్టుపక్కల వారికి అవగాహన కల్పించాలని సూచించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు చెత్త, ప్లాస్టిక్ వినియోగం నిర్మూలన, పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రతపై తప్పకుండా శ్రద్ధ పెట్టినట్లయితే అనారోగ్యాల బారిన పడకుండా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సానిటరీ సూపర్ వైజర్ పి.భాస్కర్, సానిటరీ జవాన్ ఆర్.సాంబయ్య, నాగార్జున స్కూల్ ప్రిన్సిపల్ వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, సానిటరీ సిబ్బంది పాల్గొన్నారు.

## హెడ్ కానిస్టేబుల్ జయరాజ్‌కు అవార్డు



**వరంగల్ వాయిస్, మడికొండ :** స్ఫూర్తి సర్వీసెస్ సొసైటీ ఇండియా ఎన్జీఓ ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ ఫర్ స్టాండర్డైజేషన్ (రెగ్డ్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా కింద) వారు సామాజిక కార్యకర్త, గుండబత్తిన జయరాజు (పోలీస్) బాలల రక్షణ, ప్రజారోగ్యం, మానవ హక్కులు, ఇతర రంగాలలో అతను చేసిన శ్లాఘనీయ సహకారానికి గుర్తింపు, ప్రశంసలతో స్ఫూర్తి అంతర్జాతీయ అవార్డు ప్రకటించారు. గుండబత్తిన జయరాజు(పోలీస్)కు స్ఫూర్తి ఇంటర్నేషనల్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్ ప్రదానం ప్యూర్ స్మైల్ చారిటబుల్ ట్రస్ట్ సామాజిక స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గత 16 సంవత్సరాలుగా చేస్తున్న సామాజిక సేవలను గుర్తించి ఈనెల 29న హైదరాబాద్ కింగ్ కోఠి తిలక్ రోడ్డు బొగ్గులకుంటలోని తెలంగాణ సారస్వత పరిషత్ ఆడిటోరియంలో ప్రముఖుల చేతుల మీదుగా అందించడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. కరోనా కాలంలో మూడు నెలల పాటు కూలీలకు, పేద కుటుంబాలకు రోజుకు రెండు పూటలా భోజనంతో పాటు, నిత్యావసర సరుకులు మాస్కులు పంపిణీ, కూరగాయల పంపిణీ, అందించడం జరిగిందని తెలిపారు. బ్లడ్ ఆర్గనైజేషన్, బ్లడ్ మోటివేటెడ్ లాంటి ఎన్నో సామాజిక సేవ కార్యక్రమాలను చేపడుతూ ముందుకు వెళుతున్న జయరాజును స్ఫూర్తి ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్ కు ఎంపిక చేశామన్నారు. ఈ అవార్డు అందుకోవడం ఎంతో సంతోషం ఉందని జయరాజు(పోలీస్) తెలిపారు.

## టీపీటీఎఫ్ నూతన కమిటీల ఎన్నిక

### ఖిలా వరంగల్ అధ్యక్షుడిగా పూర్ణ చందర్





**వరంగల్ వాయిస్, ఖిలా వరంగల్ :** ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల రంగశాయిపేట పాఠశాలలో టీపీటీఎఫ్ వరంగల్, ఖిలా వరంగల్ మండలాల సంయుక్త సర్వసభ్య సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యదర్శి కడారి భోగేశ్వర్ హాజరై మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని కోరారు. గత రెండు సంవత్సరాల పెండింగ్ బకాయిలను చెల్లించాలన్నారు. పెండింగ్ లో ఉన్న నాలుగు డీఏలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం టీపీటీఎఫ్ ఖిలా వరంగల్, వరంగల్ మండలాల శాఖల నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ మండల శాఖల ఎన్నికలకు ఎన్నికల అధికారిగా జిల్లా ఉపాధ్యక్షుడు జె.స్వామి, బుచ్చా చారి ఎన్నికల పరిశీలకులుగా జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జి.వెంకటేశ్వర్లు, పూజారి మనోజ్ లు వ్యవహరించారు. ఈ సమావేశంలో నూతనంగా మండల శాఖలకు అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా ఎన్నికైన బెల్లం కొండ పూర్ణ చందర్, జి.రాజేష్, ముజాయిద్ అలీ, బానోతు రాంధన్ మాట్లాడుతూ ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం నిబద్ధతతో పనిచేస్తామని, టీపీటీఎఫ్ ప్రధాన ఆశయమైన కామన్ స్కూల్ విద్యా విధానం కోసం పోరాడుతామని తెలియజేశారు. ఎన్నికలకు సహకరించిన మండల, జిల్లా, రాష్ట్ర బాధ్యులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఖిలా వరంగల్ నూతన కమిటీలో అధ్యక్షుడిగా బి.పూర్ణ చందర్, ప్రధాన కార్యదర్శి జి.రాజేష్, ఉపాధ్యక్షులుగా ఏ.శోభారాణి, పాటి రవి, కార్యదర్శులుగా ఖాజా జహీరొద్దీన్, జిల్లా కౌన్సిలర్స్ యూ.అశోక్, భైరి స్వామి, ఎం.వెంకటేశ్వర్లు ఎన్నికయ్యారు. వరంగల్ మండలం అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శులుగా ముజాయిద్ అలీ, బి.రాంధన్, ఉపాధ్యక్షులు జి.నాగేశ్వర్ రావు, కార్యదర్శి హరిప్రసాద్, జిల్లా కౌన్సిలర్స్ వి.అజయ్ బాబు, కె.ఉమేష్, తదితరులు ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి జె.స్వామి ప్రకటించారు.

# జర్నలిస్టుల గుడిసెలు తొలగించడం సరికాదు

## రామప్ప జర్నలిస్టు సొసైటీ అధ్యక్షుడు బేతి సతీష్
### పాలంపేటలో రహదారిపై జర్నలిస్టుల ధర్నా



**వరంగల్ వాయిస్, వెంకటాపూర్ :** ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉండే జర్నలిస్టుల గుడిసెలను రెవెన్యూ అధికారులు తొలగించడం సరైంది కాదని రామప్ప జర్నలిస్టు సొసైటీ అధ్యక్షుడు బేతి సతీష్ అన్నారు. వెంకటాపూర్ మండల జర్నలిస్టులు మండలం పాలంపేట గ్రామంలోని ప్రభుత్వ భూమిలో గత పది నెలల క్రితం గుడిసెలు వేసుకున్నారు. ఇదే అంశంపై పలుమార్లు మంత్రి సీతక్కతో సహ కలెక్టర్, తహసీల్దార్ కు వినతిపత్రం అందించడం జరిగింది. జర్నలిస్టుల వినతికి స్పందించిన మంత్రి సీతక్క పలుమార్లు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లింది. కాగా, మంగళవారం వెంకటాపూర్ రెవెన్యూ అధికారులు పాలంపేటకు చేరుకొని జర్నలిస్టులు వేసుకున్న గుడిసెలను తొలగించడం ప్రారంభించారు. ఈ విషయం తెలుసుకున్న వెంకటాపూర్



జర్నలిస్టులు వెంటనే పాలంపేటకు చేరుకొని గుడిసెల తొలగింపు కార్యక్రమాన్ని అడ్డుకున్నారు. అయినప్పటికీ రెవెన్యూ అధికారులు గుడిసెలను తొలగించడం ఆపలేదు. దీంతో జర్నలిస్టులు పాలంపేట రహదారిపై పెద్ద ఎత్తున ధర్నాకు దిగారు. ఈ క్రమంలో రహదారి పై పెద్ద సంఖ్యలో రాకపోకలు నిలిచి పోయాయి. విషయం తెలుసుకున్న వెంకటాపూర్ తహసీల్దార్ సదానందం, ఎస్ఐ జక్కుల సతీష్ పాలంపేట చేరుకొని ఉన్నతాధికారులతో మాట్లాడాలని, జర్నలిస్టుల సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. దీంతో జర్నలిస్టులు ధర్నా కార్యక్రమాన్ని విరమించారు. ఈ సందర్భంగా రామప్ప జర్నలిస్టు సొసైటీ అధ్యక్షుడు బేతి సతీష్ మాట్లాడారు. జర్నలిస్టుల సమస్య పరిష్కారానికి అధికారులు కృషి చేయాలని కోరారు. పాలంపేటలో జర్నలిస్టులు గుడిసెలు వేసుకున్న స్థలాలకు వెంటనే పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ లు దేశిని మహేందర్, గొరంటాల విజయ్, తీగల యుగంధర్, రంగిశెట్టి రాజేందర్, కేతిరి భిక్షపతి, అలుగొండ రమేష్, మునిగాల రాజు, బానోత్ యోగి, దేశిని వినీల్, ఆకుల రామకృష్ణ, ఎలగందుల శంకర్, దండపెల్లి సారంగం, గట్టు ప్రశాంత్, బీరెల్లి రమేష్, పిల్లలమర్రి శివ, రామ్ పాల్గొన్నారు.

# కార్తీ చిత్రం .. సత్యం సుందరం




కోలీవుడ్ స్టార్ యాక్టర్లు కార్తీ , అరవింద్ స్వామి లీడ్ రోల్స్‌లో నటించిన తమిళ చిత్రం మెయ్యళగన్. 96 ఫేం ప్రేమ్ కుమార్ సీ దర్శకత్వం వహించిన ఈ మూవీ తెలుగులో 'సత్యం సుందరం' పేరుతో విడుదల కానుంది. సెప్టెంబర్ 28న తెలుగు రాష్ట్రాల్లో విడుదలవుతోంది. సోమవారం ప్రమోషన్స్‌లో భాగంగా ఏర్పాటు చేసిన తెలుగు ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు హనుమాన్ దర్శకుడు ప్రశాంత్ వర్మ ముఖ్యఅతిథిగా హాజరయ్యాడు. ఈ సందర్భంగా ప్రశాంత్ వర్మ ఆసక్తికర విషయమొకటి చెప్పి అందరిలో జోష్ నింపాడు. ఇటీవలే నేను ఓ స్క్రిప్ట్ గురించి చర్చించేందుకు కార్తీని చెన్నైలో కలిశానని చెప్పాడు. ఆ తర్వాత తాను కథకు ఇంప్రెస్ అయ్యానని.. అది మాస్ రోల్ అని కార్తీ అన్నాడు. ఈ కామెంట్స్‌తో ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్‌లో కార్తీ జాయిన్ అయ్యే అవకాశాలున్నాయని ఫిక్సయిపోతున్నారు అభిమానులు, మూవీ లవర్స్. ప్రశాంత్ వర్మ ప్రస్తుతం నందమూరి మోక్షజ్ఞ డెబ్యూ సినిమాతో బిజీగా ఉన్నాడని తెలిసిందే. కార్తీ ఈ సినిమాలో భాగం కాబోతున్నాడంటూ వార్తలు హల్ చల్ చేస్తున్నాయి. మరి రాబోయే రోజుల్లో కార్తీ` ప్రశాంత్ వర్మ కాంబోలో సినిమా వస్తుందేమో చూడాలి. ప్రశాంత్ వర్మ మరోవైపు హనుమాన్ సీక్వెల్ ప్రాజెక్ట్ జై హనుమాన్‌ను కూడా లైన్‌లో పెట్టాడని తెలిసిందే.

# ఫ్యాషన్ వీక్‌లో తళుక్కుమన్న ఆలియా, ఐశ్వర్యా



ఫ్రాన్స్ రాజధాని ప్యారిస్‌లో ఫ్యాషన్ వీక్ ఘనంగా సాగుతోంది. ప్రపంచ నలుమూలల నుండి వచ్చిన అందాల తారల సొగసుల సౌందర్యంతో లవ్ సిటీ మైమరచి కైపెక్కిపోయింది. భారత్ నుండి మాజీ మిస్ వరల్డ్ ఐశ్వర్య రాయ్‌తో పాటు బాలీవుడ్ తార అలియా భట్ తళుక్కుమనిపించారు. ఈ ఏడాది న్యూ యార్క్‌లో నిర్వహించిన మెట్ గాలాలో తన ఔట్ ఫిట్‌తో ప్రపంచ దృష్టిని మొత్తం ఆకర్షించిన అలియా భట్ తొలిసారి ఫాషన్ వీక్‌లో అందరి దృష్టి ఆకర్షించింది. మెటాలిక్ డ్రెస్‌లో ఆమె ర్యాంప్‌పై సోలో గాను అగ్రతారలు కెండల్ జెన్నర్, జేన్ ఫోండా, కారా డెలివింగ్నే మరియు ఐశ్వర్య రాయ్‌లతో కలిసి రోజ్ షో చేశారు. మరో వైపు ఐశ్వర్య రాయ్ రెడ్ బబుల్ గౌనులో సూపర్ ఎలిగెంట్‌గా కనిపించారు. ఇలా ఈ ఇద్దరు తమదైన ఫాషన్ స్టేట్‌మెంట్ పాస్ చేశారు. కాగా, పెళ్లి తరువాత సినిమాలు తగ్గించిన ఐశ్వర్య చివరిగా పొన్నియన్ సెల్వన్ లో కనిపించారు. మరోవైపు అలియా భట్ ఈ వారంలో జిగ్ర మూవీతో రానుంది.



# మాటలు రావడం లేదు

## ఆస్కార్ బరిలో లాపతా లేడీస్



ఆమిర్‌ఖాన్ మాజీ భార్య కిరణ్‌రావు దర్శకత్వం వహించిన 'లాపతా లేడీస్' 2025 ఆస్కార్‌కు మన దేశం నుంచి అధికారికంగా ఎంపికైంది. దీనిపై ఆ సినిమాలో ప్రధాన పాత్ర పుష్పరాణిగా నటించిన ప్రతిభా రత్న ఆనందం వ్యక్తం చేశారు. ఇటీవల ఆంగ్ల మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ ఫిల్మ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియాకు కృతజ్ఞతలు తెలిపారు. 'మా చిత్రం ఆస్కార్ బరిలో ఉండటం ఆనందంగా ఉంది. మాటలు రావడం లేదు. మేము ఈ చిత్రం ఆస్కార్‌కు మనదేశం నుంచి ఎంపికవ్వాలని ఎంతో కోరుకున్నాం. మా ఆశలు నిజమయ్యాయి. మా కష్టానికి ఫలితం దక్కింది. ఒక లక్ష్యాన్ని పెట్టుకొని పనిచేస్తూపోతే ఫలితాలు వాటంతట అవే వస్తాయి. ప్రస్తుతం నా విషయంలో ఇదే జరుగుతోంది. నేను ఊహించిన దాని కంటే రెట్టింపు ఆనందాన్ని పొందుతున్నా. కిరణ్‌రావు, ఆమిర్‌ఖాన్‌లను ఎప్పుడెప్పుడు కలుస్తానా' అని ఎ□`జగైటింగ్‌గా ఎదురుచూస్తున్నా' అని అన్నారు. ఈ చిత్రం ఆస్కార్‌కు ఎంపిక కావడం పట్ల దర్శకురాలు కిరణ్‌రావు ఆనందం వ్యక్తంచేశారు. 'అద్భుతమైన కథకు ప్రాణం పోసి తెరపైకి తీసుకు రావడానికి ఎంతో కృషి చేశాం. ఆ కష్టానికి దక్కిన ఫలితం ఇది. సరిహద్దులు దాటి.. మనుషులను చేరువ చేయడంలో సినిమా అనేది ఒక కీలక మాధ్యమంగా మారింది. ఇండియాలో ప్రేక్షకులు ఏ విధంగా ఈ చిత్రాన్ని ఆదరించారో ప్రపంచ స్థాయిలో అదే విధంగా అభిమానిస్తారని ఆశిస్తున్నా' అని తెలిపారు.

ఫిల్మ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియాలో 12 మందితో కూడిన జ్యూరీ ఈ సినిమాను ఆస్కార్‌కు ఎంపిక చేసింది. దీనికి అస్సామ్ చెందిన దర్శకుడు జాహ్ను బారువా నేతృత్వం వహించారు. తాజాగా ఆయన ఈ చిత్రాన్ని ఎంపిక చేయడానికి గల కారణాన్ని ఆయన వివరించారు. 'జ్యూరీ అన్ని రంగాల్లో భారత దేశానికి ప్రాతినిధ్యం వహించే సరైన చిత్రాలను చూడాలి. ముఖ్యంగా లాపతా లేడీస్ భారతదేశ సామాజిక వ్యవస్థలు, నైతికతను చాటిచెప్పింది. భారతీయతను గొప్పగా చూపారు. అందుకే నామినేట్ అయిన 29 చిత్రాల్లో మేము దీన్ని ఎంపిక చేశాం. ఇది కేవలం ఒక్క రోజులో ఒకరు తీసుకున్న నిర్ణయం కాదు.. 8 రోజుల పాటు జ్యూరీ సభ్యులందరూ చర్చించుకొని 'లాపతా లేడీస్'ను ఎంపిక చేశాం' అని జాహ్ను బారువా అన్నారు.



పుష్పరాణిగా నటించిన ప్రతిభా రత్న ఆనందం

# నాన్నకు ప్రేమతో..



మెగాస్టార్ చిరంజీవి డ్యాన్సుల్లో గిన్నీస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించుకున్న తొలి నటుడిగా అరుదైన రికార్డు నెలకొల్పడడంతో అభినందనులు వెల్లువెత్తుతున్నాయి. బాలీవుడ్ స్టార్ హీరో అమీర్ ఖాన్ చేతుల మీదుగా చిరంజీవి అవార్డును అందుకున్నాడు. గిన్నీస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ ఫర్ ఇండియన్ ఫిల్మ్ ఇండస్ట్రీ డ్యాన్సింగ్ సెన్సేషన్‌గా నిలిచి.. మరోసారి తెలుగు సినిమా స్థాయిని ప్రపంచానికి చాటి చెప్పాడు. ప్రియమైన నాన్నకు శుభాకాంక్షలు. 156 సినిమాలు, 24 వేల డ్యాన్సింగ్ మూమెంట్స్, 537 పాటలతో మీ 45 ఏండ్ల సినీ ప్రయాణంలో ఓనీబబి ఖసన్గీ□తౌతిఇ ఈతిపె □ాబిజీసగా గిన్నీస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్‌లో చోటు సంపాదించుకోవడం భారతీయ సినిమాలో చిరస్థాయిగా గుర్తుండిపోతుంది. మీ కష్టపడే తత్వం మిలియన్ల మందికి స్ఫూర్తిదాయకం.. మెమొంటోను అందుకున్న ఫొటోలను ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేశాడు.

# రహదారుల అభివృద్ధి అత్యంత కీలకం

**వరంగల్ ఎంపీ కడియం కావ్య జాతీయ రహదారులపై ప్రత్యేక దృష్టి**



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** మెరుగైన రవాణా సౌకర్యాలు ఉన్నపుడే అభివృద్ధి సుగమం అవుతుందన్న లక్ష్యంతో వరంగల్ పార్లమెంట్ పరిధిలోని జాతీయ రహదారులపై స్థానిక పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య దృష్టి సారించారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరితో కలిసి నేషనల్ హైవేస్ రీజినల్ ఆఫీసర్ కు జాతీయ రహదారుల అభివృద్ధిపై వినతి పత్రాలు అందజేశారు. అభివృద్ధిలో జాతీయ రహదారుల పాత్ర అత్యంత కీలకమని మెరుగైన రవాణా వ్యవస్థ కలిగినప్పుడే అభివృద్ధి సాధ్యపడుతుందని ఆమె అన్నారు. హైదరాబాద్ లోని నేషనల్ హైవేస్ కార్యాలయంలో రీజినల్ ఆఫీసర్ శివ శంకర్ ను మంగళవారం కలిసి వరంగల్ పార్లమెంట్ పరిధిలోని జాతీయ రహదారుల అభివృద్ధికి సంబందించిన వినతి పత్రాలను మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి గారితో కలిసి ఎంపీ డాక్టర్ కడియం కావ్య గారు అందజేశారు. ఈ సందర్భంగా రీజినల్ ఆఫీసర్ శివ శంకర్ కు పలు సమస్యలను ఎంపీ డాక్టర్ కడియం కావ్య వివరించారు. అందులో నేషనల్ హైవే 163 హైదరాబాద్ నుంచి భూపాలపట్నం జాతీయ రహదారిలో స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ పరిధిలోని నిడిగొండ, చాగల్, స్టేషన్ ఘనపూర్, చిన్న పెండ్యాల, కరుణపురం వరకు సర్వీస్ రోడ్డును పొడగించాలని కోరారు. ఆయా గ్రామాలకు అనుసంధానంగా సర్వీస్ రోడ్డు లేనందున ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. చిన్న పెండ్యాల గ్రామ పరిధిలో సెంట్రల్ లైటింగ్ లేనందున ట్రాఫిక్ సమస్యలతో పాటు రోడ్డు ప్రమాదాలు అధికంగా జరిగి ప్రాణ నష్టం జరుగుతుందని తెలిపారు. కావున సర్వీస్ రోడ్డు పొడగింపుతో పాటు ఆయా గ్రామాలలో ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ ల నిర్మాణం చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. దీని వల్ల ట్రాఫిక్ నియంత్రణతో పాటు రోడ్డు ప్రమాదలను తగ్గించడానికి వీలు కలుగుతుందని అన్నారు. అలాగే ఎన్ హెచ్ 563లో భాగంగా వరంగల్ –ఖమ్మం జాతీయ రహదారిని నాలుగు లైన్ల రోడ్డుగా అభివృద్ధి చేయాలని కోరారు. వరంగల్ నుంచి ఖమ్మం వరకు నాలుగు లైన్ల రహదారిగా అభివృద్ధి చేయడానికి అన్ని అర్హతలు ఉన్నాయని కాని రెండు లైన్ల రహదారిగానే ఉందని అన్నారు. వరంగల్ ఖమ్మం జాతీయ రహదారిలో ట్రాఫిక్ ఎక్కువగా ఉందని, పారిశ్రామిక, వాణిజ్య వాహనాలు మరియు సరుకుల రవాణా పెరిగి పోయిందని వివరించారు.

ఎంపీ చెప్పిన పై విషయాలపై సానుకూలంగా స్పందించిన నేషనల్ హైవేస్ రీజినల్ ఆఫీసర్ శివ శంకర్ నిడిగొండ, చాగల్, స్టేషన్ ఘనపూర్, చిన్న పెండ్యాల, కరుణాపురంలలో ఫుట్ ఓవర్ బ్రిడ్జ మరియు సెంట్రల్ లైటింగ్ ను వెంటనే ఏర్పాటు చేస్తామని దీనికి సంబందించి వరంగల్ ప్రాజెక్ట్ డైరెక్టర్ గారిని స్థల పరిశీలన చేసి వెంటనే పనులు ప్రారంభించాలని ఆదేశాలు జారీ చేశారు. అలాగే సర్వీస్ రోడ్ల ఏర్పాటును పరిశీలించి ప్రతిపాదనలు నేషనల్ హైవే అథారిటీ కి పంపిస్తామని తెలిపారు. అలాగే వరంగల్ –ఖమ్మం నాలుగు లైన్ల జాతీయ రహదారిగా అభివృద్ధి చేయడానికి సంబందించిన ప్రతిపాదనలు సైతం నేషనల్ హైవే అథారిటీ కి పంపిస్తామని వెల్లడించారు. భూపాలపల్లి బైపాస్ రోడ్డు 660కోట్లతో మంజూరు అయి టెండర్ దశలో ఉందని, వీలైనంత తొందరలో టెండర్ ప్రక్రియ పూర్తి చేసి పనులు ప్రారంభిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ ప్రాజెక్ట్ డైరెక్టర్ దుర్గా ప్రసాద్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# ఈ ప్రిన్సిపాల్ మాకొద్దు

**వరంగల్ వాయిస్, డోర్నకల్ :** చదువు రానప్పుడు కాలేజీ, హాస్టల్ లో ఉండడం ఎందుకు.. తిండి దండగా.. చదవడం చేతకాకపోతే పెండ్లి చేసుకొని వెళ్లిపోండి.. చదువు లేకుంటే గడ్డి పీకండి.. అంటూ ఇష్టాతిరీతిగా తమను వేదిస్తున్న ఇంచార్జి ప్రిన్సిపల్ రాగసుధ తమకు వద్దంటూ మంగళవారం సాయంత్రం డోర్నకల్ మైనార్టీ కాలేజీ విద్యార్థినిలు నిరసనకు దిగారు. అమెను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ కాలేజీ వసతి గృహం ఎదుట అందోళన చేశారు. విధులు నిర్వహిస్తున్న ఇంచార్జ్ ప్రిన్సిపల్ తమను అనేక మాటలతో వేధిస్తుందని ఆందోళన కార్యక్రమాలు చేశారు. మీకు చదువు రానప్పుడు చదువుకు స్వస్తి చెప్పి సుబ్బరంగా పెళ్లి చేసుకుని వెళ్లిపోండంటూ అవహేళనగా మాట్లాడుతుందని విద్యార్థినులు వాపోయారు. అనారోగ్యానికి గురైతే వాటిపై పెడర్థాలతో మాట్లాడుతుందని దుయ్యబట్టారు. కడుపులో నొప్పి అని చెబితే ఇంకా వేరే ఏమైనా జరిగిందా అంటూ వేదింపులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. చదువుకొని సూదులు వేయడం రాకపోతే మనిషి ప్రాణాలు పోతాయని అప్పుడు తల్లిదండ్రులను బాధ్యులను చేసి జైలు పంపుతారంట తమను భయపెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంచార్జి ప్రిన్సిపాల్ గా ఉన్న రాగసుధను వెంటనే తొలగించి వేరే ప్రిన్సిపాల్ ను నియమించాలని డిమాండ్ చేశారు. విషయం తెలుసుకున్న రీజినల్ లెవల్ కో ఆర్డినేటర్ రమేష్ కట్కర్ ఇక్కడికి చేరుకొని విద్యార్థులతో మాట్లాడారు. వారి సమస్యలను రికార్డ్ చేసి ఉన్నతాధికారులకు నివేదించేందుకు సిద్ధమయ్యారు. సాయంత్రం వరకు ఆందోళన జరుగడంలో పోలీసులు రంగ ప్రవేశం చేసి బందోబస్తు నిర్వహించారు.



# దసరా ఉత్సవాలకు సహకరించాలి

**వరంగల్ వాయిస్, కరీమాబాద్ :** అండర్ రైల్వే గేట్ ప్రాంతంలో అంగరంగ వైభవంగా నిర్వహించే సద్దుల బతుకమ్మ, దసరా ఉత్సవాలకు కావాల్సిన ఏర్పాట్లు చేయించి సహకరించాలని కోరుతూ మంగళవారం జిల్లా మంత్రి కొండా సురేఖకు దసరా ఉత్సవ కమిటీ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దేశంలోనే దసరా ఉత్సవాలు రంగలీల మైదానంలో అత్యంత వైభవంగా జరుగుతాయని, ఈ ఉత్సవాలను తిలకించేందుకు రాష్ట్రం నలుమూలలనుంచి పెద్ద మొత్తంలో తరలి వస్తారన్నారు. ఈ కార్యక్రమంలో దసరా ఉత్సవ కమిటీ అధ్యక్షుడు నాగపురి సంజయ్ బాబు, ప్రధాన కార్యదర్శి మేడిది మధుసూదన్, కోశాధికారి మండా వెంకన్న గౌడ్, సహాయ కోశాధికారి వెరిదె శివమూర్తి, ఉపాధ్యక్షులు గోనె రాంప్రసాద్, పోగాకు సందీప్, సహాయ కార్యదర్శులు సుంకరి సంజీవ్, పూదరి అజయ్, బత్తిని అఖిల్ గౌడ్, నాగపురి అశోక్, కార్యదర్శులు నాగపురి మహేశ్, నరిగె శ్రీను, కత్తెరశాల వేణు, బొల్లం మధు, కమిటీ సభ్యులు బిట్ల క్రాంతి, నాగపురి నాగరాజు, అక్తర్, పూజారి విజయ్, పార్వతి కృష్ణంరాజు, బత్తిని రంజిత్, బౌరగోని మనోహర్, కస్తూరి వంశీ, శ్రీరాముల చరణ్, గట్టుబొం సాయి, జయ మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

# భవిష్యత్ బీజేపీదే..

**సభ్యత్వ నమోదుకు భారీ స్పందన**

**వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్**



**వరంగల్ వాయిస్, వరంగల్ :** బీజేపీ సభ్యత్వం నమోదు అభియాన్‌లో భాగంగా బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ మంగళవారం దేశయిపేట్, డాక్టర్స్ కాలనీ, స్నేహ నగర్, ఎల్బీ నగర్, బ్యాంక్ కాలనీ, మర్రి వెంకటయ్య కాలనీ, కొత్తవాడ మార్కండేయ వీధి, పేరుకవాడ, ఉర్సు కుమ్మరివాడలలో సభ్యత్వ నమోదులు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశానికి రక్ష బీజేపీనే అన్నారు. రానున్న స్థానిక సంస్థలు, కార్పొరేషన్ ఎన్నికలలో బీజేపీ సత్తా చాటడానికి, అలాగే రాష్ట్రంలో 2028లో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ప్రతి బూత్‌లో 200 పైగా మందితో సభ్యత్వ నమోదు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా సభ్యత్వ సహా ప్రముఖ్ కాసు శిల్ప, రాష్ట్ర నాయకులు ఎర్రగోళ్ళ శ్రీనివాస్, భైరి మురళి కృష్ణ, బిజెపి జిల్లా నాయకులు మాచర్ల దీన్ దయాళ్, పెద్ది నవీన్ కుమార్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు భైరి నాగరాజు, జిల్లా కార్యదర్శి గోకె వెంకటేష్, డివిజన్ అధ్యక్షులు విప్ప సుధాకర్, జన్ను సుబ్రహ్మణ్యం, సమ్మెట శ్రీనాథ్, తోట సురేష్, ముద్దసాని కృష్ణ , ఆకుతోట రాజు, కొంతాం సంగీత్, సిద్దోజి శీను, ముంద్రాతి వెంకటేశ్వర్లు, గుండ ప్రభాకర్, ముత్తినేని శ్రీనివాస్, మరియు బూత్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## మనోభావాలను దెబ్బతీస్తున్నారు..

హిందూ సంప్రదాయలు, మనో భావాలను దెబ్బతీసేలా అధికారులు వ్యవహరిస్తున్నారని బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ ఆరోపించారు. కరీమాబాద్ సాకరాసి కుంట హిందూ శ్మశాన వాటికలో అభివృద్ధి పనుల పేరిట ఎంతో కాలం క్రితం నిర్మించుకున్న సమాదులను తొలగిస్తున్నారని మండి పడ్డారు. తమ కుటుంబ సభ్యుల జ్ఞాపకార్థం సమాదులు ఏర్పాటు చేసుకుని, వారి తల్లి దండ్రులను దేవుడితో సమానంగా చూసుకుంటున్న తరుణంలో తో సమాధిని గుడిలా భావించే కుటుంబ సభ్యులా మనోభావాలు దెబ్బతీసే విధంగా స్థానిక కార్పొరేటర్, మున్సిపల్ అధికారులు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. వారి చర్యలను గంట రవికుమార్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్ ఖండించారు.

# జర్నలిస్టులకు అండగా ఉంటా

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** వర్కింగ్ జర్నలిస్టులకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. ఇటీవల నగరానికి చెందిన ఆంధ్ర జ్యోతి డెస్క్ జర్నలిస్ట్ కర్ణకంటి రామకృష్ణాచారి గుండెకు కంతి ఏర్పడి తీవ్ర అనారోగ్య సమస్య వచ్చింది. హైదరాబాద్‌లోని నిమ్స్ ఆస్పత్రి వైద్యులు ఎంతో క్లిష్టమైన గుండె ఆపరేషన్‌ను(ఓపెన్ హార్ట్ సర్జరి) జరిపి, కంతిని తొలగించారు. కాగా, రామకృష్ణాచారి కుటుంబ ఆర్థిక పరిస్థితిని, వైద్య ఖర్చుల వివరాలను గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ ప్రెసిడెంట్ వేముల నాగరాజు వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి సీఎంఆర్ఎఫ్ నుంచి లక్షా యాభై వేల రూపాయలను మంజూరు చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డిని గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ ప్రెసిడెంట్ వేముల నాగరాజు, కోశాధికారి బోళ్ల అమర్, వైస్ ప్రెసిడెంట్లు దుర్గాప్రసాద్, అల్లం రాజేశ్ వర్మ మంగళవారం కలిసి కృతజ్ఞతలు తెలిపారు. జర్నలిస్ట్ కుటుంబానికి అండగా నిలిచినందుకు ఎమ్మెల్యేకు వారు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ నగరంలోని వర్కింగ్ జర్నలిస్టుల కుటుంబాలకు సాయం చేసేందుకు ముందుంటానని హామీ ఇచ్చారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com